## పునర్జన్మ

(23 వ పేజీ తరువాయి)

ఎక్కడ పాడయిపోతారోనని ఆ యింటి గృహిణికి భయం. ఆమెను సూటీపోటీ మాటలంటుంటూరు. ఒక సందర్భంలో తన పేరేమిటి అని అడిగినప్పుడు వేశ్య, వెలయాలు అని తప్ప తనకు మరో పేరు లేదని చెప్తుంది.

ఏమయితేనేం- అతణ్ణి తాను మామూలు మనిషిగా చేయ గలిగింది. ఈ చేయడంలో అతనికి తన హృదయాన్నే ఇచ్చివేసింది. కానీ చివరకు ఆమెకు మిగిలింది ఏమిటి? అతను మామూలు మనిషి కాగానే- ఆ కీర్తి మరొకరికి దక్కింది. తను కనపడితే పాతజ్ఞాపకాలు గుర్తుకువచ్చి- అతను తిరిగి పిచ్చివాడయిపోతాడన్న భయంతో- ఆమె అతన్ని కలుసుకోవడానికి వీలులేకుండా అంక్ష వచ్చింది.... తనకు (పిచ్చిలోనే కావచ్చు) తాళిగట్టిన భర్త- తనని చూస్తే పిచ్చివాడయిపోయేటట్లయితే- అతని సహచర్యాన్ని, తను ఎంతగా కోరుకున్నా- అతనికి దూరమవడమే తన కర్తవ్యం- తన ప్రేమకు సార్థక్యత- అందుకనే బరువైన హృదయంతో ఆమె తన పాత యింటికి వెళ్ళిపోయింది.

వెళ్ళిందేకాని తిరిగి నృత్యం చేయడానికి ఆమె అంగీకరించదు. ఒక పరువు ప్రతిష్టలుగల ఒక యింటికోడలయింది. ఆ కుటుంబానికి అప్రతిష్ట కలిగించే, యీ నృత్యం చేయలేనంటుంది

ఆ సమయంలోనే తన భర్త, తన సర్వస్వమూ, తనను వెదుక్కుంటూ సాని వాడకు వస్తున్నాడు. అతణ్ణి తిరిగి చూస్తున్న సంతోషం ఒక త్రుటికాలం కలిగిందేమో! ఇంతలో భయం ఆవరించింది. తనను చూసి, పాతజ్ఞాపకాలు తెచ్చుకొని అతను పిచ్చివాడయిపోతే.... ఆప్రమాదాన్ని నివారించాలంటే ఒకటే ఒక మార్గం- తనపట్ల అతనికి జుగుప్స కలిగించాలి. అందుకనే నృత్యం చేయడానికి- అంగీకరించింది. చివరకు తిరిగి అతనికి మతిభ్రమించిందన్న భయంకలిగినప్పుడు ఆత్మహత్యకు సిద్ధపడింది.

ఈ పాత్రలో కృష్ణకుమారి జీవించింది నటనా వైదుష్యంలోకాని, కాని, హావభావ ప్రదర్శనలో కాని తను ఎవరికీ తీసిపోనని ఆమె నిరూపించుకుంది

ఇక చిత్రంలో పాత్రకు అంత బలం కలిగించకపోయినా, వాసంతి పాత్రపోషణ చాల ఉదాత్తంగా వుంది తను అమితంగా ప్రేమించే బావను, న్యాయంగా, ధర్మంగా పొందడానికి గల హక్కు ఎవరికుందో గుర్తించగలిగిన సంస్కార హృదయ ఆమెది- కన్పించినది ఒకటి రెండుసార్లే అయినా, అదీ చాల కొద్దిసేపే అయినా- మన మనస్సులలో మరపురాని ముద్రవేసే పాత్ర కథానాయకుడి నాయనమ్మది. సూర్యకాంతం- వచ్చీరాని ఇంగ్లీష్ మాటలు మాట్లాడుతూ, ఎంగేజ్‌మెంట్సుతో సతమతమయ్యే సొసైటీ లేడిగా వినోదం కలిగించినా, పద్మనాభం, రాజబాబు, రమణారెడ్డిల పాత్రలు అనవసరంగా తయారవడమేకాక, వారి హాస్యం తలనొప్పికూడ కలిగించింది

ఈ చిత్రంలో ముఖ్యంగా చెప్పుకోవలసింది పాటలు. అందులో సాహిత్యం చాల ఉత్తమస్థాయిలో వుంది. సినిమా పాటల్లోకూడ ఉత్తమసాహిత్య విలువలు చూపవచ్చు అని నిరూపించిన నారాయణరెడ్డి. శ్రీశ్రీ ప్రభృతులను అభినందించవలసివున్నది.

చలపతిరావు సంగీతం బాగానేవుంది. కానీ ప్రజాబాహుళ్యానికి ఎంతవరకు నచ్చుతుందో తెలియదు. ఈ చిత్రానికి యల్. విజయలక్ష్మి నృత్యం మరో ఆకర్షం

వీటన్నిటినీ మించి ఆత్రేయ. ప్రత్యగాత్మ సంభాషణలు చాల శక్తివంతంగా వున్నాయి.

శ్రీ ప్రత్యగాత్మకు హాట్సు ఆఫ్....

—o—

## విరిగిన కెరటం

(10 వ పేజీ తరువాయి)

"సన్నజాజి మల్లెమొగ్గగా మారింది. వడి నిండింది. కాని మనస్సు చిన్నబోయింది. ఎటు చూసినా నిరాశ, నిస్పృహ కరుణ జూపమని కాళ్ళమ్రొక్కితే కామించేవారే గాని, కనికరించేవారు కానరాక, ఈ సుడిగుండంలో నిలువలేక, ఈ నమ్మక ద్రోహాన్ని తట్టుకోలేక తల్లడిల్లి పుట్టినింటికి దూరమై బ్రతుకు భారమై తనసీడని నిలిచితే తన కన్నబిడ్డకూడా తనలాగానే అవుతుందని భయపడి గడిచినదంతా కన్నీటితో కథగా రాసి పసికందు మెడలో కట్టి నది ఒడ్డున వదిలి, తను జలదేవత పరమైంది. పాపడిని చూసినవారు చేరదీశారు. కన్నతల్లికోసం ఆమె కన్నవారికోసం గాలించి యీ విషాదవార్త తెలియపర్చారు. తమ వంశగౌరవాన్ని మంటగలిపిన నిర్భాగ్యురాలి పాప ఫలితాన్ని చేరదియ్యడానికి కన్నవారు ఒప్పుకోలేదు. ఆనాటినుంచి పరులపంచనే పెరిగాను. కన్నతల్లి తండ్రులకంటె వాళ్ళు ఎక్కువ ఆదరణ చూపినా నేను వారి కన్నబిడ్డను నేను అనే విషయం నా పెంపుడు తల్లి ఏనాడు నన్ను మరువనియ్యలేదు కాని నా పెంపుడుతండ్రి ఏనాడో మరిచిపోయాడు. ఈ విద్య యీ విత్తం వారి చలవే.

ఈ నిజం మీ నాన్నగారికి తెలుసు. అందుకనే వారు కాదన్నారు. మన ఇద్దరి ప్రేమలకు అడ్డుగానిలచి ఒక మహాప్రమాదాన్ని తప్పించారు.

నన్ను ద్వేషిస్తూ నీ మనస్సు పాడు చేసుకోవద్దు. జాలితో నాకోసం నీ కన్నీటిని వెచ్చబెట్టవద్దు. నేను ఎక్కడవున్నా ఎల్లావున్నా నీవు నీవారు ఆనందంగా వున్నారనే తలంపే నాకు దివ్య రక్ష....

ఈ రామాన్ని మరిచిపోక్యాం........! మరిచిపో....

రామణి